# తెలంగాణలో బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యత


యాగంలో పాల్గొన్న రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్ దంపతులు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దంపతులు


పటాన్‌చెరులోని జీఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరైన వేదపండితులు

- బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట
- రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్
- పటాన్‌చెరులో ఘనంగా తెలంగాణ వేదశాస్త్ర ప్రవర్ధక సభ

పటాన్‌చెరు, అక్టోబర్ 2: బ్రాహ్మణులకు తెలంగాణలో అధిక ప్రాధాన్యత లభిస్తున్నదని తెలంగాణ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్ అన్నారు. సోమవారం పటాన్‌చెరులోని జీఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ, చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్ష సభలు నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన విద్వత్ పరీక్షలు, వేద శాస్త్ర ప్రవర్ధక సభ ముగింపు సభలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కలెక్టర్ శరత్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు హోమాల్లో నవీన్ మిట్టల్ దంపతులు పాల్గొన్నారు. అధికారులు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దంపతులను బ్రాహ్మణ సంఘం సన్మానించింది. అనంతరం నవీన్ మిట్టల్ మాట్లాడుతూ బ్రాహ్మణులు మన సంస్కృతిని కాపాడుతున్నారన్నారు. ఇతర రాష్ట్రాల అధికారులు తెలంగాణ అభివృద్ధి గురించి, అన్ని కులాలకు ఇస్తున్న ప్రాధాన్యత గురించి కొనియాడుతారన్నారు. బ్రాహ్మణులకు తెలంగాణలో దక్కుతున్న గౌరవం ఇతర రాష్ట్రాల్లోను కావాలని కోరుకుంటున్నారన్నారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతున్నదన్నారు. వేదాలు పఠిస్తున్న వారిలో జ్ఞాపకశక్తి అమోఘంగా ఉంటున్నదన్నారు. వేద పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జగన్ మోహన్, బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

### వేదపాఠశాల నిర్మిస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో వేద పాఠశాల నిర్మించేందుకు కృషి చేస్తా. హాస్టల్‌తో సహా ఆధునిక సౌకర్యాలతో ఈ పాఠశాల, వసతి గృహం నిర్మిస్తాం. సంబంధించి కేటాయింపు అంశంలో కలెక్టర్ సహకరించాలని కోరుతున్నాం. భూమి కేటాయించిన తర్వాత సొంత నిధులతో నిర్మాణపు పనులు ప్రారంభిస్తా. వేద పండితులను సీఎం కేసీఆర్ గొప్పగా గౌరవిస్తారు. బ్రాహ్మణుల ఆశీస్సులతోనే అనేక కార్యక్రమాలు ప్రారంభించారు. తెలంగాణలో వారి సంక్షేమానికి అండగా ఉంటున్నారు. 60 ఏండ్లు పైబడిన అర్చకులకు రూ.5 వేల పెన్షన్ ఇస్తున్నారు. ధూపదీప నైవేద్యం పథకంలో దేవాలయాల నిర్వహణ ఖర్చులు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. వేద పండితుల ఆశీస్సులతో మూడోసారి ఎన్నికల్లో గెలుస్తాననే ధీమా ఉంది.

– పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

### సమాజ హితం కోసం కృషి

బ్రాహ్మణులు మన సంస్కృతిని కాపాడేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమాజ హితం కోసం బ్రాహ్మణులు చేస్తున్న కృషి అనిర్వచనీయం. మన గోత్రనామాలు పలుకుతూ జనం సంక్షేమం కోసం పూజలు చేసే బ్రాహ్మణులపై ఎంతో గౌరవం ఉంది. నాకున్న పరిధిలో బ్రాహ్మణులకు అండగా ఉంటా.

– శరత్, కలెక్టర్, సంగారెడ్డి


జడ్పీ కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, కలెక్టర్ శరత్ తదితరులు

## మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడవాలి

**- సంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి**

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడవాలని సంగారెడ్డి చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని జడ్పీ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహానికి కలెక్టర్ శరత్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని, అదే స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. మహాత్ముడి అడుగు జాడల్లోనే నేటి యువత నడుచుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అహింస, శాంతియుత మార్గంలో యువత నడవాలన్నారు. గాంధీజీ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. గాంధీజీ దేశానికే కాకుండా ప్రపంచానికే శాంతి దూతగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డిప్యూటీ సీఈవో, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 'స్వచ్ఛతా హీ సేవా'లో ఐఐటీహెచ్ విద్యార్థులు



స్వచ్ఛతా రన్‌లో ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు

సంగారెడ్డి, అక్టోబర్ 2(నమస్తే తెలంగాణ): సంగారెడి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు, బోధనా సిబ్బంది గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఐఐటీ క్యాంపస్, చిమ్నాపూర్ గ్రామంలో స్వచ్ఛతా కార్యక్రమం చేపట్టారు. ఐఐటీ విద్యార్థులు, బోధనా సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి నివాళులర్పించారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లోని చెత్తను తొలిగించారు. 'ఏక్ తారీక్, ఏక్ సాథ్' నినాదంతో చిమ్నాపూర్ గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. గ్రామంలోని పెద్ద చెరువు వద్ద ఐఐటీ విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస వలంటీర్లు చెత్తను తొలిగించారు. తర్వాత స్వచ్ఛతా రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ స్టూడెంట్స్ యాక్టివిటీస్ ఇన్‌చార్జి ప్రఖర్ గుప్తా, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380
★ Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com NT-318387

# బీఆర్‌ఎస్‌లో చేరిన చౌటకూర్ నాయకులు


అందోల్: బీఆర్‌ఎస్‌లో చేరుతున్న చౌటకూర్ కాంగ్రెస్ నాయకులు


చౌటకూర్: బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

అందోల్, అక్టోబర్ 2: సీఎం కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో పెద్దఎత్తున చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. సోమవారం అందోల్‌లోని క్యాంప్ కార్యాలయంలో చౌటకూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నదన్నారు. ఇదంతా తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ తోనే సాధ్యమైందన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని పక్క రాష్ట్రాలు సైతం మెచ్చుకుంటున్నాయన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతున్నది కాబట్టే అన్ని పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతూ పార్టీలో చేరుతున్నారన్నారు. మున్ముందు పార్టీలో ఇంకా పెద్ద సంఖ్యలో చేరికలు ఉంటాయని, అందరూ కలిసిమెలిసి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ చౌటకూర్ మండల అధ్యక్షుడు శివకుమార్ పాల్గొన్నారు.

**సొంత గూటికి చేరిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు**

చౌటకూర్, అక్టోబరు 2: చౌటకూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు సోమవారం సొంత గూటికి చేరారు. గ్రామానికి చెందిన తలారి సుభాష్, బేగరి విజయ్, బేగరి సాయిలుతోపాటు మరికొంత మంది రెండు రోజుల క్రితం మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనరసింహ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అక్కడ నాయకుల తీరు, పార్టీ విధానాలు నచ్చక మళ్లీ బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరంతా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చౌకంపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ నివాసానికి ఆదివారం వెళ్లి బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారితో నాయకులు ఎండీ జాఫర్, ఆనందం, బేగరి వినోద్‌కుమార్, ఖాజీం తదితరులు ఉన్నారు.


రేజింతల్ సిద్ధివినాయక స్వామివారికి పూజలు

## ఘనంగా సంకష్ట హర చతుర్థి

న్యాల్‌కల్, అక్టోబర్ 2: స్వయంభూగా వెలిసిన రేజింతల్ సిద్ధివినాయక ఆలయం భక్తులతో సందడిగా మారింది. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, జైబోలో సిద్ధివినాయక మహారాజ్‌కీ జై అంటూ భక్తుల నినాదాలతో ఆలయం మార్మోగింది. సోమవారం సంకష్ట హర చతుర్థి వేడుకల్లో భాగంగా స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, గణపతి హోమం, హారతి తదితర పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. యాగశాలలో సిద్ధి, బుద్ధి సమేత వినాయకుని కల్యాణోత్సవం కన్నుల పండువుగా నిర్వహించారు. మండలంలోని హద్నూర్ వరసిద్ధి వినాయక ఆలయం, చీకుర్తి గ్రామంలోని సిద్ధి వినాయక ఆలయంలో పరిసరా గ్రామాలకు చెందిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657